ChimataMusic.com

# చెంగావి రంగు చీర కట్టుకున్న చిన్నది..

**చిత్రం: బంగారు బాబు (1973)**

**పాడినవారు: P సుశీల, ఘంటసాల**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

ఛి ఛి ఛి ఛి ఛి ఛి ఛి ఛి ఛి..
ఛ ఛ ఛ ఛ ఛ ఛ.. ఛ

చెంగావి రంగు చీర కట్టుకున్న చిన్నది..
దాని జిమ్మడియ్య.. దాని జిమ్మడియ్య..
అందమంతా చీరలోనె ఉన్నది!!

చెంగావి రంగు చీర కట్టుకున్న చిన్నది..
దాని జిమ్మడియ్య.. దాని జిమ్మడియ్య..
కొంగు కొంగు కలిపి చూడమన్నది!!

చెంగావి రంగు చీర కట్టుకున్న చిన్నది..
దాని జిమ్మడియ్య..
అందమంతా చీరలోనె ఉన్నది!!

**చరణం 1:**

మెరుపల్లే వచ్చింది నా ఇంటికి..

నన్ను మెల్లంగా దించింది ముగ్గులోనికీ..

మెరుపల్లే వచ్చింది నా ఇంటికి..

నన్ను మెల్లంగా దించింది ముగ్గులోనికీ..

తలదాచుకొమ్మని తావిస్తివి..

తలదాచుకొమ్మని తావిస్తివి..

పిల్ల దొరికింది చాలని ఇల్లాల్ని చేస్తివి॥

చెంగావి రంగు చీర కట్టుకున్న చిన్నది..

దాని జిమ్మదియ్య..

అందమంతా చీరలోనె ఉన్నది॥

## చరణం 2:

ప్రేమంటే నేర్పింది పిచ్చివాడికి..

దాంతో వెర్రెత్తి పోయింది కుర్రవాడికి..

ప్రేమంటే నేర్పింది పిచ్చివాడికి..

దాంతో వెర్రెత్తి పోయింది కుర్రవాడికి..

పిచ్చివాడనే పేరు చాటున మాటు వేసినావు

పిచ్చివాడనే పేరు చాటున మాటు వేసినావు..

పిల్లదాని పెదవి మీద కాటు వేసినావు॥

హెయ్..

సరి సరి సరి సరి సరి సరి సరి సరి

చెంగావి రంగు చీర కట్టుకున్న చిన్నది..

దాని జిమ్మదియ్య..

కొంగు కొంగు కలిపి చూడమన్నది॥

## <u>చరణం 3:</u>

సరసంలో పడ్డాడు ఇన్నాళ్ళకి..

అబ్బో సంగీతం వచ్చింది బుచ్చిబాబుకీ..

తెరచాటు తొలిగింది పరువానికి..

తెరచాటు తొలిగింది పరువానికి

అది పరవళ్ళు తొక్కుతూ పాడింది నేటికి!!

సరి సరి సరి సరి సరి సరి సరి సరి..

చెంగావి రంగు చీర కట్టుకున్న చిన్నది..

దాని జిమ్మడియ్య..

కొంగు కొంగు కలిపి చూడమన్నది!!

చెంగావి రంగు చీర కట్టుకున్న చిన్నది..

దాని జిమ్మడియ్య..

అందమంతా చీరలోనె ఉన్నది!!

సరిససస సగససస సమససస సరి సరి సరిస

సరిససస సగససస సమససస సరి సరి సరిస

సరి సరి సరిస

సరి సరి సరిస

సరి సరి సరి సరి సరి సరి సరి స!!